నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

చంపాపేట: విద్యుత్‌ మరమ్మతు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్‌ తెలిపారు. చంపాపేట 33/11 కేవీ రియల్‌ బేకరీ విద్యుత్‌ ఫీడర్ల పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పద్మానగర్‌, గాయత్రీనగర్‌, మందమల్లమ్మ చౌరస్తా, నిర్మలానగర్‌, మైత్రిపురం, క్రాంతినగర్‌, లక్ష్మీనగర్‌ కాలనీలు. అదే విధంగా పద్మానగర్‌ ఫీడర్‌ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 వరకు పద్మానగర్‌, కళ్యాణి మోటర్స్‌ ప్రాంతం, క్రాంతినగర్‌, శ్రీనిధి, నిర్మలానగర్‌, జ్యోతినగర్‌, కర్మన్‌ఘాట్‌ ఓల్డ్‌బస్తీ, రాఘవేంద్ర, హనుమాన్‌నగర్‌ కాలనీల్లో విద్యుత్‌ అంతరాయం ఉంటుందన్నారు.

మీర్‌పేట: విద్యుత్‌ తీగల కింద చెట్లకొమ్మల తొలగింపు, సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందని లెనిన్‌నగర్‌ సబ్‌స్టేషన్‌ ఏఈ ఎస్‌.రవికుమార్‌ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ భీష్మానగర్‌, షిర్డి ఎన్‌క్లేవ్‌, గండారెడ్డికాలనీ, సాయిగోకుల సాయినగర్‌, రైతుబజార్‌, లెనిన్‌నగర్‌, హుడాకాలనీ, అన్నపూర్ణకాలనీ, బృందావన్‌కాలనీ, చింతలకుంట, లెనిన్‌నగర్‌ ఓల్డ్‌ విలేజీలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

ఆర్థికసాయం అందజేత



చెక్కు అందజేస్తున్న అసోసియేషన్‌ సభ్యులు

నాగోలు: తెలంగాణ స్కూల్స్‌ టెక్నికల్‌ కాలేజీ ఎంప్లాయిస్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఆదివారం కేన్సర్‌తో బాధపడుతున్న కిట్స్‌ ఇంజనీరింగ్‌ కాలేజీలో అధ్యాపకుడిగా పని చేస్తున్న బి. కమలాకర్‌ రెడ్డికి అసోసియేషన్‌ అధ్యక్షుడు అయినేని సంతోష్‌ రావుతో పాటు పలువురు నాగోలులోని ఆయన ఇంటికి వెళ్లి రూ. 50 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్‌రావు మాట్లాడుతూ.. కమలాకర్‌ రెడ్డి త్వరలో కోలుకోవాలని కోరారు. కమలాకర్‌ రెడ్డికి వైద్య నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



రోడ్డు ప్రారంభోత్సవంలో వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: శ్రీ వెంకటరమణ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని వనస్థలిపురం డివిజన్‌ కార్పొరేటర్‌ రాగుల వెంకటేశ్వర్‌ రెడ్డి అన్నారు. ఆదివారం వనస్థలిపురం డివిజన్‌ పరిధిలోని శ్రీ వెంకటరమణ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యాదవరెడ్డి, వైస్‌ ప్రెసిడెంట్‌ సీతారాం, కార్యదర్శి భూపాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కృష్ణ, చారి, రాజేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

పొదుపుతోనే ఆర్థిక స్వావలంబన

పహాడీషరీఫ్‌: చిన్న, మొత్తాల పొదుపు ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం అధ్యక్షుడు మస్న రవికుమార్‌ అన్నారు. సంఘం 20వ వార్షిక మహాసభను జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరామ కాలనీలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ స్వామికి పూజలు చేశారు. 20 ఏళ్లల్లో సంఘం సాధించిన పురోగతిపై సభ్యులు చర్చించారు. ప్రస్తుతం 720 మందితో కొనసాగుతున్న సంఘంలో పొదుపు సంబంధించి పూర్తి పారదర్శకతను పాటిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షుడిగా ఒగ్గు శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శిగా భీమనపల్లి వెంకటేష్‌, కోశాధికారిగా కెంచె శ్రీకాంత్‌, సహాయ కార్యదర్శిగా పున్న విష్ణు, సభ్యులుగా భిక్షపతి, శ్రీనివాస్‌, రమ్య, గుర్రం నరేష్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం వ్యవస్థాపకుడు గుర్రం శ్రీనివాస్‌, వినాయక పొదుపు సంఘం అధ్యక్షుడు కెంచె లక్ష్మీనారాయణ సంఘం సభ్యులకు సలహాలు, సూచనలు చేశారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్‌: సరూర్‌నగర్‌/ వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.21, వంకాయ రూ.23, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.40, కాలిఫ్లవర్‌ రూ.28, క్యాబేజీ రూ.15, క్యారెట్‌ రూ.38, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.24, ఉల్లిగడ్డ రూ.19, గోకరకాయ రూ.40, దోసకాయ రూ.18, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.65, చామగడ్డ రూ.31, మునగ రూ.65, కందగడ్డ రూ.50, బీట్‌రూట్‌ రూ.21, కీర రూ.35, బీన్స్‌ రూ.85, క్యాప్సికమ్‌ రూ.60.

తవ్వారు.. వదిలేశారు



హరిపురికాలనీలో రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం



అల్కాపురి చౌరస్తాలో గుంతలుగా మారిన రోడ్డులో నిలిచిన వర్షం నీరు

దిల్‌సుఖ్‌నగర్‌: డ్రైనేజీ లైన్ల నిర్మాణం కోసం రోడ్లను తవ్విన అధికారులు పనులు పూర్తయ్యాక మరమ్మతులు చేపట్టకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కేపురం డివిజన్‌ పరిధిలో వివిధ కాలనీలో మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు జలమండలి అధికారులు రోడ్లను తవ్వి నూతన భూగర్భ డ్రైనేజీ లైన్లను నిర్మించారు. అయితే పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా మళ్లీ రోడ్డు వేసేందుకు సంబంధిత ఇంజినీరింగ్‌ అధికారులు ముందుకు రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్‌కేపురం డివిజన్‌లోని టెలిఫోన్‌ కాలనీలో ప్రధాన రోడ్డును డ్రైనేజీ కొత్తపైపు లైన్‌ కోసం రోడ్డును తవ్వి పనులు పూర్తిచేసి అక్కడ సీసీ రోడ్డు నిర్మాణం చేయకుండా వదిలేయడం స్థానికులు గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్టీఆర్‌నగర్‌ల, వాసుకాలనీ, యాదవనగర్‌, అలాకాపురి ఇతర ప్రాంతాలల్లో డ్రైనేజీ కోసం అధికారులు రోడ్డులను తవ్వి వదిలేశారు.

వనస్థలిపురంలో..

ఎల్‌బీనగర్‌: వనస్థలిపురంలోని మీ సేవాకు వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. కనీసం ప్యాచ్‌ వర్కు కూడా అధికారులు చేయడం లేదని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అధికారులు తమ కమీషన్ల కోసం వేసిన రోడ్లనే మళ్లీ మళ్లీ వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దశాబ్ది కాలం కింద వేసిన రోడ్ల వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న రోడ్లపై వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని వెంటనే నిధులు మంజూరు చేసి నూతన రోడ్లను వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



టెలిఫోన్‌ కాలనీ చౌరస్తాలో..



అధ్వానంగా వనస్థలిపురం మీసేవాకు వెళ్లే రహదారి



రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలు

మార్కెట్‌లలో మృగశిర సందడి



చేపలు కొనేందుకు బారులుతీరిన జనం

ఎల్‌బీనగర్‌: మృగశిర కార్తె సందర్భంగా ఎల్‌బీనగర్‌ జోనల్‌ పరిధిలోని మార్కెట్లు చేపల విక్రయాలతో కిటకిటలాడాయి. రోజు వారీగా జరిగే అమ్మకాల కన్నా ఎక్కువ ధరలకు విక్రయించినా కొనేందుకు పోటీపడ్డారు. సమీప చెరువుల వద్ద బారులుతీరారు. కొత్తపేట, ఎల్‌బీనగర్‌, వనస్థలిపురం రైతుబజార్‌, ఇతర చేపల విక్రయ కేంద్రాల వద్ద చేపలను కొనుగోలు చేసేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మామూలు రోజులో బొచ్చ, రవ్వ కిలో రూ.200, కొర్రమేను రూ.450 లు ఉండగా మృగశిర కార్తె రోజున రెట్టింపు ధరలకు విక్రయించారు.

దిల్‌సుఖ్‌నగర్‌: మృగశిర కార్తిక సందర్భంగా చేపల మార్కెట్‌లు వినియోగదారులతో సందడిగా మారాయి. ఉదయం నుంచే ప్రధాన చౌరస్తాలు, రహదారులు, రైతుబజార్ల వద్ద చేపల అమ్మకాలు జోరుగా సాగాయి. ఆదివారం మలక్‌పేట్‌జోన్‌ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో చేపల మార్కెట్‌లు కళకళలాడాయి. మాదన్నపేట్‌ మండి, ఎన్‌టీఆర్‌నగర్‌ మార్కెట్‌, సైదాబాద్‌ మార్కెట్‌, సరూర్‌నగర్‌ రైతుబజార్‌తో పాటు ప్రధాన రహదారులపై ఎక్కడ చూసిన చేపల అమ్మకాలు జోరందుకున్నాయి

కాలనీల్లో చెత్త చెదారం తొలగింపు



ప్రత్యేక డ్రైవ్‌ ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: డివిజన్‌ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రత్యేక డ్రైవ్‌ చేపట్టి చెత్తా చెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగిస్తామని కార్పొరేటర్‌ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. జీహెచ్‌ఎంసీ సర్కిల్‌ పరిధిలోని 300 మంది శానిటేషన్‌ సిబ్బందితో కలిసి లింగోజిగూడ డివిజన్‌ పరిధిలో మూడు రోజుల స్పెషల్‌ డ్రైవ్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సర్కిల్‌ డీసీ సేవాలాల్‌తో పాటు కార్పొరేటర్‌ హాజరై మాట్లాడారు. కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌ఎంఓ నగేష్‌నాయక్‌, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నేతలు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీకి సిద్ధం

చాదర్‌ఘాట్‌: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, పంపిణీ చేసేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అంబర్‌పేట, ఓల్డ్‌మలక్‌పేట మండలాల పరిధిలో మండల రీసోర్స్‌ పర్సన్‌ గత మూడు రోజులుగా అన్ని పాఠశాలలకు పుస్తకాలు చేరవేస్తున్నారు. అంబర్‌పేట జోన్‌ పరిధిలో 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 20 ప్రాథమిక పాఠశాలలు ఉండగా 9,535 విద్యార్థులు ఉన్నారు. బాలబాలికలకు ఈ నెల 12వ తేదీన యూనిఫామ్‌ పంపిణీ చేయనున్నారు.



మలక్‌పేటలోని ప్రభుత్వ పాఠశాలకు చేరిన పుస్తకాలు



స్కూల్‌లో యూనిఫాంలు పరిశీలిస్తున్న అధికారులు

కార్పొరేటర్‌ ఎన్నికల్లో పోటీచేస్తాం

- సీపీఐ ఎల్‌బీనగర్‌ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి

ఎల్‌బీనగర్‌: రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మన్సూరాబాద్‌, హయత్‌నగర్‌ డివిజన్ల నుంచి సీపీఐ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ ఎల్‌బీనగర్‌ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి ప్రకటించారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన్సూరాబాద్‌ డివిజన్‌ హయత్‌నగర్‌ పరిధిలోని శ్రీరామ్‌నగర్‌కాలనీలో ఆదివారం పవనగిరికాలనీ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సంపూర్ణ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని తొలిసారి నినాదించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్ట్‌ పార్టీ అన్నారు. నిజాం, జాగీర్‌దార్లు, భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని వీరోచితమైన పోరాటం చేసామని గుర్తుచేశారు. ఎల్‌బీనగర్‌ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, పార్కు, ప్రభుత్వ స్థలాలు స్థానిక బడాబాబులు, రియల్‌ ఎస్టేట్‌ మాఫీయా కలిసి అన్యాక్రాంతం చేస్తున్నారని ఆరోపించారు. మన్సూరాబాద్‌ డివిజన్‌లో శివం హిల్స్‌ కాలనీలో 150 గజాల స్థలాన్ని కబ్జా చేశారని, త్వరలోనే కబ్జా వెనుక ఉన్న సూత్రదారులను బహిర్గతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శేషరాజుపల్లి శ్రీదేవి, కొండపురం అరుణ, మర్రిశోభన్‌, బొంగు అరుణ్‌కుమార్‌, వంశీవర్ధన్‌రెడ్డి, సుజాత, సరిత, మమత, ఉపేందర్‌, రాములు, రేణుక, మంజుల పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ

నాగోలు: కొత్తపేటలోని నూతన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, బోనాల సందర్భంగా ఆదివారం కొత్తపేట డివిజన్‌ కార్పొరేటర్‌ నాయికోటి పవన్‌ కుమార్‌ అమ్మవారిని దర్శించుకున్నారు. యాదవ సోదరులందరికీ విగ్రహ ప్రతిష్ఠ బోనాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ యాదవ్‌, నందు యాదవ్‌, సంపత్‌ యాదవ్‌, నాయకులు సుందర్‌ నారాయణ పాల్గొన్నారు.

మహిళలు పురుషులతో సమానంగా రాణించాలి



ప్రైజ్‌ మనీ అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: వెయిట్‌ లిఫ్టింగ్‌లో మహిళలు పురుషులతో సమానంగా రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్‌ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం డబ్ల్యూపీసీ తెలంగాణ ఓపెన్‌ డిస్ట్రిక్ట్‌ ఛాంపియన్‌ షిప్‌ నిర్వాహకులు రాజశేఖర్‌ ఆధ్వర్యంలో నాగోలులో ఆర్‌ ఫిట్నెస్‌ల జరిగిన కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్‌ గుప్తా పాల్గొని మాట్లాడారు. 130 కిలోల వెయిట్‌ లిఫ్టింగ్‌ విజేతగా నిలిచిన తపస్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల ఫౌండేషన్‌ తరపున రూ. 5100 వేల ప్రైజ్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రేఖా, ప్రవీణ్‌, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

లింగోజిగూడ: ఎల్‌బీనగర్‌ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2004–05 బ్యాచ్‌ పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. వారంతా తమ చిన్ననాటి జ్ఞాపకాలు, మధుర స్మృతులను గుర్తు చేస్తున్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు పెంటారెడ్డి, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, గీతా, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా కుంభాభిషేకం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చెకోలేకర్‌ లక్ష్మీ

చాదర్‌ఘాట్‌: మలక్‌పేట మహబూబ్‌ మాన్షన్‌ మార్కెట్‌లోని గరుడ అభయాంజనేయస్వామి దేవాలయంలో మూడురోజుల పాటు మహా కుంభాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌, తెలంగాణ చాంబర్‌ ఆఫ్‌ అగ్రిట్రేడర్స్‌ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా కుంభాభిషేకం, సహస్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో దేవాలయం నిర్మించి 33 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌ చైర్మన్‌ చెకోలేకర్‌ లక్ష్మీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్‌ శ్రీనివాస్‌, వైస్‌చైర్మన్‌ కోట్ల శ్రీనివాస్‌, అడిషనల్‌ డైరెక్టర్‌ రవికుమార్‌, ఎస్‌జీఎస్‌ చిలక నర్సింహారెడ్డి, బట్కిరి వివేకానంద్‌, దుగ్గ జగదీష్‌కుమార్‌, మాదరం కృష్ణ, వంజరి వినోద్‌ పాల్గొన్నారు.

ప్రోత్సాహకాలతో పోటీతత్వం పెరుగుతుంది



విద్యార్థినుల నృత్య ప్రదర్శన



ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థులు

సైదాబాద్‌: లక్ష్యాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించటం ద్వారా పోటీతత్వం పెరుగుతుందని శ్రీత్రివేణి ఉన్నత పాఠశాల డైరెక్టర్‌ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీత్రివేణి పాఠశాల అచీవర్స్‌ డే సెలబ్రేషన్స్‌ ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు పురస్కారాలు, తరగతుల వారీగా మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్‌ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ విద్యార్థులకు అత్యుత్తమ బోధనా పద్ధతులతో మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్‌ జిట్టా సురేందర్‌రెడ్డి, ఈవీఎన్‌ రాజు, డాక్టర్‌ వనజ పాల్గొన్నారు.

ముగిసిన సమ్మర్‌ క్యాంపు



విద్యార్థులతో కలిసి డాన్స్‌ చేస్తున్న చీకోటి ప్రవీణ్‌కుమార్‌

దిల్‌సుఖ్‌నగర్‌: కళలన్నా.. కళాకారులన్నా తనకెంతో ఇష్టమని ముఖ్యంగా నృత్య కళాకారులంటే ఎంతో గౌరవమని బీజేపీ రాష్ట్ర నాయకుడు చీకోటి ప్రవీణ్‌ కుమార్‌ పేర్కొన్నారు. సరూర్‌నగర్‌లోని మూన్వాకర్‌ డ్యాన్స్‌ స్టూడియో ఆధ్వర్యంలో గత 45 రోజులుగా నిర్వహించిన 12వ సమ్మర్‌ క్యాంపు ముగింపు వేడుకలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం నృత్య దర్శకుడు చక్రీతో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాసులు సురేష్‌, శ్రీరాముడు యాదవ్‌, రఘుపతి గౌడ్‌, నాయకులు సామ మహేశ్వర్‌ రెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నాగోలు: పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని లయన్స్‌క్లబ్‌ డిస్ట్రిక్ట్‌ హెల్త్‌ క్యాంప్స్‌ చైర్మన్‌ డాక్టర్‌ లయన్‌ బి. విజయరంగ అన్నారు. జీవనది ఫౌండేషన్‌, ఉమర్‌ ఈలీషా రూరల్‌ డవలప్‌మెంట్‌ ట్రస్ట్‌, లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ హైదరాబాద్‌ కొత్తపేట సంయుక్తంగా ఎల్‌బీనగర్‌, నాగోలు, మన్సూరాబాద్‌లో హాస్టల్‌ విద్యార్థులకు ఆదివారం ప్లాస్టిక్‌ పై పర్యావరణంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ రహిత బ్యాగ్లు పంపిణీ చేసి హాస్టల్‌ ఆవరణలో 20 పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విజయ రంగా, జీవనది ఫౌండేషన్‌ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మీదుర్గ మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ నివారణ మన ధ్యేయం అని విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హేమలత రెడ్డి, వాణి, చంద్రమౌళి, సతీష్‌, శ్రీధర్‌, ఈశ్వరి పాల్గొన్నారు

దరఖాస్తు గడువు పొడిగించాలి

చాదర్‌ఘాట్‌: వికలాంగులు సహాయ పరికరాలు పొందేందుకు విధించిన గడువును పొడిగించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేసింది. ఆదివారం వేదిక ప్రతినిధులు మలక్‌పేటలో మాట్లాడుతూ.. నోటిఫికేషన్‌ విడుదల చేసిన 11 రోజుల లోపు గడువు విధించటం సరికాదన్నారు. అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడానికి వికలాంగులకు సమయం అవసరమన్నారు. అలాగే దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్‌లోనే చేసుకోవాలనే నిబంధనతో గ్రామీణ ప్రాంతాల వారు నష్టపోయే ప్రమాదముందన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను జూన్‌ 30 వరకు పొడిగించాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి.వరమ్మ, అధ్యక్షుడు వెంకట్‌, అడివయ్య, ఆర్‌.వెంకటేష్‌ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



విజేతలతో దీప్తిరెడ్డి, గురుసాయిదత్త, శ్రీనివాసరావు

మలక్‌పేట: రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో విక్రాంత్‌ బ్యాడ్మింటన్‌ అకాడమీలో నాలుగు రోజుల పాటు జరిగిన జిల్లా బ్యాడ్మింటన్‌ చాంపియన్‌ షిప్‌–2025 పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ మాజీ క్రీడాకారిణి, గోపిచంద్‌ అకాడమీ కోచ్‌ దీప్తిరెడ్డి, అంతర్జాతీయ మాజీ క్రీడాకారుడు, అంతర్జాతీయ కోచ్‌ గురుసాయిదత్త ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో 1000 మంది క్రీడాకారులు పాల్గొన్నారని అసోసియేషన్‌ ప్రధాన కార్యదర్శి కరెడ్ల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి. ఆనంద్‌బాబు, సంయుక్త కార్యదర్శి సాయిరెడ్డి, మాజీ కార్పొరేటర్‌ సామా ప్రభాకర్‌రెడ్డి, బీఏటీ సంయుక్త కార్యదర్శి యాబీఎస్‌బాబు, రవణారెడ్డి పాల్గొన్నారు.

దేశానికి ఉత్తమ విద్యార్థులను అందించడం అభినందనీయం

- బీజేపీ నేత పేరాల శేఖర్‌జీ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసిన దృశ్యం

నాగోలు: విద్యార్థులకు ఉత్తమమైన శిక్షణ, విద్య అందిస్తూ వారిని ఉన్నత స్థానాల్లో నిల్పుతున్న రేయాన్‌ సైనిక్‌ స్కూల్స్‌ యాజమాన్యం నిబద్ధతను అభినందించాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్‌జీ అన్నారు. ఆలిండియా సైనిక్‌ స్కూల్‌–2025 ఫలితాలలో 6,వ తరగతి, 9వ వతరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో మొదటి ర్యాంక్‌, 4వ ర్యాంక్‌లతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల సక్సెస్‌ మీట్‌ను ఆదివారం నాగోలులోని రేయాన్‌ సైనిక్‌ స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పరీక్షలలో విజయం సాధించిన హనీష్‌ రెడ్డి, అమృత్‌ యాదవ్‌, శ్రీతేజ, సాకేత్‌, దీక్షత్‌రాజ్‌రెడ్డి, అక్షిత్‌రెడ్డి, అకున్‌ బాలాజీ, భాను ప్రసాద్‌లతో 260 పైగా మార్కులు సాధించిన 45 మందిని సన్మానించారు. అలాగే 9 వతరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో ప్రతిభ చూపిన అశ్వర్థా, ఎన్‌డీఏకు ఎంపికైన జాన్‌సన్‌, రూపేష్‌, జయంత్‌, అభిరామ్‌, రఘునందన్‌, ప్రణవ్‌లను బీజేపీ జాతీయ నాయకులు శేఖర్‌జీ, స్కూల్‌ చైర్మన్‌ జనార్ధన్‌రెడ్డి, డైరెక్టర్‌ ఉమాదేవిలు అభినందించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తమ రేయాన్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులు వివిధ రంగాల్లో సిర్ధపడ్డారని తెలిపారు. సివిల్‌ సర్వెంట్స్‌గా, ఇంజనీరింగ్‌, మెడికల్‌ విభాగాలు, ఎన్‌డీఏలో అవకాశాలు లభించాయన్నారు. రేయాన్‌ డైరెక్టర్‌ ఉమారెడ్డి మాట్లాడుతూ రేయాన్‌ స్కూల్‌లో అత్యున్నతమైన విద్యతో పాటు సామాజిక అవగాహన, ఉన్నతమైన విలువలు నేర్పుతున్నామని తెలిపారు.